నవులూరులో **119**

# ఎంఐజీ ప్లాట్ల కేటాయింపు

• త్వరలో మరికొన్ని స్మార్ట్ టౌన్‌షిప్‌లు • సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్

సాక్షి, అమరావతి/మంగళగిరి: మధ్య తరగతి ఆదాయవర్గాల కోసం ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) తాడేపల్లి–మంగళగిరి నగర పాలక సంస్థ పరిధిలోని నవులూరులో వేసిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లోని ఎంఐజీ లే అవుట్‌లో 119 ప్లాట్లను ఆన్‌లైన్ లాటరీ ద్వారా అర్హులకు కేటాయించినట్టు సీఆర్డీఏ కమిషనర్ వివేక్‌యాదవ్ తెలిపారు. ఈ ప్రాంతంలో 150 నుంచి 240 గజాల్లో మొత్తం 386 ప్లాట్లను అభివృద్ధి చేసి చదరపు గజం ధర రూ.17,499గా నిర్ణయించారు. వీటి కొనుగోలుకు 147 మంది ఆన్‌లైన్‌లో నిర్ణీత రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తొలివిడతలో 102 మంది అర్హులను ఎంపికచేసి గతనెల 25న ఆన్‌లైన్‌లో లాటరీ తీసి ప్లాట్ల ధ్రువీకరణపత్రాలు అందజేసినట్లు కమిషనర్ చెప్పారు. తాజాగా మంగళవారం మరో 17 మందిని ఎంపికచేసి విజయవాడలోని తమ కార్యాలయంలో ఆన్‌లైన్ లాటరీ తీసి ప్లాట్ల కేటాయింపు ధ్రువీకరణపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. ప్లాట్లు పొందినవారు నిబంధనల మేరకు నెలరోజుల్లోగా ఒప్పందం చేసుకుని, ఆన్‌లైన్‌లో చెల్లించిన పదిశాతం మినహాయించి మిగిలిన సొమ్మును మూడు సమాన వాయిదాల్లో చెల్లించాలి. ఒప్పందం చేసుకున్న నెలరోజుల్లో 30 శాతం, ఆరునెలలు, ఏడాదిలోగా మిగిలిన 60 శాతాన్ని రెండు వాయిదాల్లో చెల్లించి ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మొదటి నెలలోనే ప్లాట్ ధర మొత్తాన్ని చెల్లిస్తే ఐదుశాతం రాయితీ ఇవ్వడంతోపాటు రిజిస్ట్రేషన్‌లోను ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు కమిషనర్ తెలిపారు. ఈ టౌన్‌షిప్‌లో మిగిలిన 267 ప్లాట్లకు త్వరలో దరఖాస్తులు ఆహ్వానిస్తామని చెప్పారు.

**అన్ని ప్రభుత్వ అనుమతులతో ప్లాట్ల అభివృద్ధి**

సీఆర్డీఏ పరిధిలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ (ఎంఐజీ లే అవుట్)ను అన్ని ప్రభుత్వ అనుమతులతో అభివృద్ధి చేసి ఈ ఏడాది జనవరి 11న సీఎం వైఎస్ జగన్ చేతులమీదుగా ప్రారంభించారు. వీటికి ఏపీ రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అథారిటీ (రెరా) రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా కల్పించారు. ఇందులో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ లే అవుట్‌లోని ప్లాట్లకు మౌలిక వసతుల అభివృద్ధికి సీఆర్డీఏ చర్యలు తీసుకుందని కమిషనర్ తెలిపారు. 60 అడుగులు, 80 అడుగుల అనుసంధాన రోడ్లతో పాటు 40 అడుగుల అంతర్గత సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్టు చెప్పారు. వీటితో పాటు కాలిబాటలు, వర్షపు నీటి డ్రెయిన్లు, ఎస్టీపీలు, విద్యుత్ దీపాలు, పార్కులు వంటి అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్టు వివరించారు. త్వరలో సీఆర్డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటివరకు ఆరు నియోజకవర్గాల పరిధిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా వాటిని రాష్ట్రస్థాయి కమిటీకి నివేదించినట్లు ఆయన చెప్పారు.

# మరో 17 మందికి ప్లాట్ల కేటాయింపు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో తాడేపల్లి-మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నవులూరులో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో మరో 17 మందికి మంగళవారం ప్లాట్లు కేటాయించినట్లు కమిషనర్ వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ల కోసం మొత్తంగా 147 మంది దరఖాస్తులు చేసుకోగా.. వారిలో అర్హులైన 102 మందిని తొలివిడత ఎంపిక చేశారు. గత నెల 25న ఆన్‌లైన్ లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయించినట్లు చెప్పారు. 240 గజాల ప్లాట్ల కేటగిరిలో 11, 200 గజాల ప్లాట్ల కేటగిరిలో 6 ప్లాట్లను 17 మందికి ఆన్‌లైన్ లాటరీ విధానంలో కేటాయించినట్లు వివరించారు. టౌన్ షిప్‌లో ఉన్న 386 ప్లాట్లలో ఇప్పటి వరకు 119 ప్లాట్ల కేటాయింపు పూర్తయ్యిందని, ఫేజ్-2లో మిగిలిన 267 ప్లాట్లకు త్వరలోనే దరఖాస్తులు ఆహ్వానిస్తామని ఆయన ప్రకటించారు.

# ఎంఐజీ లే అవుట్‌లో 119 ప్లాట్ల కేటాయింపు

**(ఎడిటర్ వాయిస్ బ్యూరో, విజయవాడ):** మధ్య తరగతి ఆదాయ వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పాటునందించే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఆధ్వర్యంలో తాడేపల్లి - మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నవులూరులో ఏర్పాటు చేయబడిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లోని మధ్య తరగతి ఆదాయ సమూహం(ఎంఐజి) లే అవుట్‌లో మొత్తం 119 మంది అర్హులైన వారికి ప్లాట్లను కేటాయించినట్లు ఏపీసీఆర్డీఏ కమిషనర్ శ్రీ వివేక్ యాదవ్, ఐఏఎస్ గారు పేర్కొన్నారు.

ఎంఐజీ లే అవుట్‌లో ప్లాట్ల కోసం మొత్తం 147 మంది దరఖాస్తులు చేసుకోగా తొలి విడతలో 102 మంది అర్హులను ఎంపిక చేసి జూన్ 25వ తేదీన సంస్థ కార్యాలయములో ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ ఆన్‌లైన్ రాండమ్ లాటరీ తీసి ప్లాట్ల కేటాయింపు ధృవీకరణపత్రాలను అందజేయటం జరిగిందని తెలిపారు. తాజాగా మంగళవారం నాడు మరో 17 మంది అభ్యర్థులను ఎంపిక చేసి విజయవాడ లెనిన్ సెంటర్‌లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఆన్‌లైన్ రాండమ్ లాటరీ తీసి ప్లాట్ల కేటాయింపు ధృవీకరణ పత్రాలను అందజేయటం జరిగిందని వెల్లడించారు. ఇందులో సాధారణ ప్రజలు 240 గజాల కేటగిరీలో - 11 ప్లాట్లు, 200 గజాల కేటగిరీలో 6 ప్లాట్లను పొందారు.

**ఎంఐజీ రెండో ఫేజ్ పై కసరత్తు:**

జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌లో 386 ప్లాట్లతో ఏర్పాటు చేయబడిన ఎంఐజీ లే అవుట్‌లో ఇప్పటి వరకు 119 ప్లాట్లు కేటాయింపులు జరిగాయి. ఫేజ్-2లో తక్కిన 267 ప్లాట్లకు అతి త్వరలోనే దరఖాస్తులకు ఆహ్వానించేందుకు సన్నాహాలు చేస్తున్నామని కమిషనర్ గారు స్పష్టం చేశారు.

**అభ్యర్థులు ప్లాట్లు పొందటం ఇలా:**

ఇ - లాటరీ ద్వారా ధృవీకరణ పత్రాలు పొందిన అభ్యర్థులు నెల లోపుగా అగ్రిమెంటు చేయించుకోవాలి. అగ్రిమెంటు చేసుకున్న నెలలోపు 30 శాతం వాయిదాను చెల్లించాలి. ఆరు నెలల లోపు మరో 30 శాతం నగదును చెల్లించాలి. ఏడాది లోపుగా మరో 30 శాతం వాయిదాను చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. మొదటి నెలలోనే మొత్తం వాయిదాను చెల్లించిన అభ్యర్థులకు 5% రాయితీ ఇవ్వటంతో పాటు ప్లాట్ రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించబడుతుంది.

**ఎంఐజీ లే అవుట్‌తో చక్కటి భవిష్యత్తు:**

సీఆర్డీఏ ఎంఐజీ లే అవుట్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చక్కటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా 11-01-2022 నాడు ఎంఐజి లే అవుట్ను ప్రారంభించినట్లు కమిషనర్ శ్రీ వివేక్ యాదవ్, ఐఏఎస్ గారు తెలిపారు. ఈ ప్లాట్లకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. రాష్ట్రప్రభుత్వం ద్వారా ఆమోదించబడిన ఈ లే అవుట్ కు ఏపీరెరా రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పించామన్నారు. ఇందులో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ముందు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. లే అవుట్‌లో మౌలికసదుపాయాల అభివృద్ధికి సీఆర్డీఏ చర్యలు చేపట్టడమైనదని తెలియజేశారు. 60, 80 అడుగుల అనుసంధాన రహదార్లతో పాటు 40 అడుగులతో అంతర్గత సీసీ రహదార్లను కూడా నిర్మిస్తున్నామన్నారు. వీటితో పాటు కాలిబాటలు, ఎస్టీపీలు, వర్షపు నీటి డ్రెయిన్లు, ఆహ్లాదాన్ని అందించే అందమైన ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి, వీధి దీపాలు లాంటి ప్రజా జీవనానికి సౌకర్యవంతమైన పనులు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో ఏపీసీఆర్డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాలలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతున్నామన్నారు. ఇప్పటి వరకు ఆరు నియోజకవర్గాల పరిధిలో ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిపాదనలు పంపగా వాటిని రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదించామని తెలిపారు.

ABN ఆంధ్రజ్యోతి

# 17 మందికి ఎంఐజీ ప్లాట్ల కేటాయింపు

## ● సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

**విజయవాడ జూలై 5 (ఆంధ్రజ్యోతి):** తాడేపల్లి-మంగళగిరి మన్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నవులూరులో ఎంఐజీ లే అవుట్‌లో అర్హులైన 17 మందికి ప్లాట్లను కేటాయించినట్లు సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. వీరిలో కొంతమందికి 240 గజాల కేటగిరిలో 11 ప్లాట్లు, 200 గజాల కేటగిరిలో 6 ప్లాట్లను కేటాయించామన్నారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లోని సీఆర్డీఏ కార్యాలయంలో మంగళవారం జరిగి న ఆన్‌లైన్ రాండమ్ లాటరీ విధానంలో ప్లాట్లను కేటాయించారు. ఎంఐజీ లే అవుట్‌లో ప్లాట్ల కోసం మొత్తం 147 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటికే 102 మందికి ప్లాట్లు కేటాయించామన్నారు. రెండో విడతలో మరో 267 ప్లాట్లకు దరఖాస్తులను ఆహ్వానించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ-లాటరీ ద్వారా ధ్రువీకరణ పత్రాలు పొందిన అభ్యర్థులు నెలలోపు అగ్రిమెంట్లు చేయించుకోవాలని సూచించారు. అదే నెలలో 30 శాతం వాయిదాను చెల్లించాలని స్పష్టం చేశారు. 6 నెలల్లో మరో 30 శాతం, ఏడాదిలోపు మరో 30 శాతం వాయిదాను కట్టాలన్నారు. మొత్తం ఒకే సారిచెల్లించిన లబ్ధిదారులకు 5శాతం రాయితీతో పాటు ప్లాట్ రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. సీఆర్డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు దిశగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

Date : 06/07/2022 EditionName : NTR VIJAYAWADA(NTR VIJAYAWADA MAIN) PageNo : 6

విశాలాంధ్ర

# ఎంఐజీ లే అవుట్‌లో 119 ప్లాట్ల కేటాయింపు

**విశాలాంధ్ర బ్యూరో-అమరావతి:** మధ్య తరగతి ఆదాయ వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పాటునందించే ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీసీఆర్డీఏ) ఆధ్వర్యంలో తాడేపల్లి-మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నవులూరులో ఏర్పాటు చేసిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లోని ఎంఐజి లే అవుట్‌లో మొత్తం 119 మంది అర్హులైన వారికి ప్లాట్లను కేటాయించినట్లు ఏపీసీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఐజీ లే అవుట్‌లో ప్లాట్ల కోసం మొత్తం 147 మంది దరఖాస్తులు చేసుకోగా తొలి విడతలో 102 మంది అర్హులను ఎంపిక చేసి జూన్ 25న సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ ఆన్‌లైన్ రాండమ్ లాటరీ తీసి ప్లాట్ల కేటాయింపు ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. తాజాగా మంగళవారం మరో 17 మంది అభ్యర్థులను ఎంపిక చేసి విజయవాడ లెనిన్ సెంటర్‌లోని సీఆర్డీఏ కార్యాలయంలో ఆన్‌లైన్ రాండమ్ లాటరీ తీసి ప్లాట్ల కేటాయింపు ధ్రువీకరణ పత్రాలను అందజేశామని ఆయన వెల్లడించారు. ఇందులో సాధారణ ప్రజలు 240 గజాల కేటగిరీలో 11 ప్లాట్లు, 200 గజాల కేటగిరీలో 6 ప్లాట్లను పొందారని తెలిపారు.




## ఎంఐజీ రెండో ఫేజ్‌పై కసరత్తు

జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లో 386 ప్లాట్లతో ఏర్పాటయిన ఎంఐజీ లే అవుట్‌లో ఇప్పటి వరకు 119 ప్లాట్లు కేటాయిం పులు జరిగాయి. ఫేజ్-2లో మిగిలిన 267 ప్లాట్లకు అతి త్వరలోనే దరఖాస్తులను ఆహ్వానిం చేందుకు సన్నాహాలు చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఇ-లాటరీ ద్వారా ధ్రువీకరణ పత్రాలు పొందిన అభ్యర్థులు నెల లోపుగా అగ్రిమెంటు చేయించుకోవాలి. అగ్రిమెంటు చేసుకున్న నెలలోపు 30 శాతం వాయిదాను చెల్లించాలి. ఆరు నెలల లోపు మరో 30 శాతం నగదును చెల్లించాలి. ఏడాది లోపుగా మరో 30 శాతం వాయిదాను చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. మొదటి నెలలోనే మొత్తం వాయిదాను చెల్లించిన అభ్యర్థులకు 5 శాతం రాయితీ ఇవ్వటంతో పాటు ప్లాట్ రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. సీఆర్డీఏ ఎంఐజీ లే అవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చక్కటి ప్రయోజనాలు ఉంటాయన్నారు. 60, 80 అడుగుల అనుసంధాన రహదార్లతో పాటు 40 అడుగులతో అంతర్గత సీసీ రహదార్లను కూడా నిర్మిస్తున్నా మన్నారు. వీటితో పాటు కాలిబాటలు, ఎస్టీపీలు, వర్షపు నీటి డ్రైయిన్లు, ఆహ్లాదాన్ని అందించే అందమైన ఉద్యానవనాలు, పచ్చదనం అభివృద్ధి, వీధి దీపాలు లాంటి ప్రజా జీవనానికి సౌకర్యవంతమైన పనులు చేపడుతున్నా మన్నారు. రానున్న రోజుల్లో ఏపీసీఆర్డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాలలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతున్నామన్నారు. ఇప్పటి వరకు ఆరు నియోజకవర్గాల పరిధిలో ఆయా జిల్లాల కలెక్టర్‌లు ప్రతిపాదనలు పంపగా వాటిని రాష్ట్ర స్థాయి కమిటీకి నివేదించామని తెలిపారు.

# 26 జగనన్న టౌన్‌షిప్‌లు

సీఆర్డీయే పరిధిలో కొత్త ప్రతిపాదనలు

రెండో దశ అమ్మకానికి కసరత్తు

అమరావతిలో తొలివిడత డాక్యుమెంట్ల ప్రక్రియ పూర్తి

లాటరీ ద్వారా ధృవీకరణ పత్రాలు

నెలలోపు అగ్రిమెంట్లు

**అమరావతి, ఆంధ్రప్రభ:** అమరావతి టౌన్‌షిప్‌లో ప్లాట్లకు గిరాకీ పెరిగింది. ఇప్పటివరకు మంగళగిరికే పరిమితమైన టౌన్‌షిప్‌లు త్వరలో సీఆర్‌డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుపుతోంది.. ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న భూములకు సంబంధించిన వివరాలు, టౌన్‌షిప్‌ల ప్రతిపాదనలు చేయాల్సిందిగా ఆయా జిల్లాల కలెక్టర్లను కోరింది. ఇప్పటికే ఆరు నియోజకవర్గాల్లో టౌన్‌షిప్‌ల ఏర్పాటుకు కలెక్టర్లు ప్రతిపాదనలు పంపారు. కాగా తాడేపల్లి-మంగళగిరి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నవులూరు వద్ద మధ్యతరగతి వర్గాలకోసం అమరావతి టౌన్‌షిప్‌లో ఎంఐజీ లేఅవుట్లలో ప్లాట్లను సీఆర్‌డీఏ అమ్మకానికి నిలిపింది. తొలివిడత 3వ పేజీలో...

Date: 06/07/2022, Edition: Andhra Pradesh , Page: 1
Source : https://epaper.prabhanews.com/

ఆంధ్రప్రభ



# 26 జగనన్న టౌన్‌షిప్‌లు

(మొదటి పేజీ తరువాయి)

119 మంది ఎంపికైన వారికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) కమిషనర్ వివేక్ యాదవ్ తెలిపారు. తొలివిడత ఎంఐజీ లేఅవుట్లలో 147 మంది దరఖాస్తు చేసుకోగా 102 మందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆన్‌లైన్‌లో రాండమ్ లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయిస్తూ ధృవీకరణ పత్రాలు జారీ చేశామని తెలిపారు. తాజాగా మరో 17 మందికి సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో డాక్యుమెంట్లను అందజేశామన్నారు. ఇదే టౌన్‌షిప్‌లో మొత్తం 386 ప్లాట్లతో లేఅవుట్ వేశారు. తొలివిడత 119 పోగా మిగిలిన 267 ప్లాట్లకు త్వరలో దరఖాస్తులను ఆహ్వానించనున్నట్లు కమిషనర్ వివరించారు. ఈ లాటరీ ద్వారా ధృవీకరణ పత్రాలు పొందిన వారు నెల రోజులలోపు అగ్రిమెంట్ చేయించుకోవాలి. అగ్రిమెంట్ పూర్తయిన నెలలోపు 30 శాతం వాయిదాను చెల్లించాల్సి ఉంది. ఆరు నెలలలోపు 30 శాతం నగదును ఏడాదిలోగా మరో 30 శాతం వాయిదాను నగదు రూపంలో చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. మొదటి నెల్లోనే మొత్తం సొమ్ము చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ఇవ్వడంతో పాటు ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యత కల్పిస్తామని కమిషనర్ తెలిపారు. సీఆర్‌డీఏ ఏర్పాటు చేస్తున్న లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్తులో చక్కటి ప్రయోజనాలు కల్పిస్తారన్నారు. ఈ టౌన్‌షిప్‌లో ఎంఐజీ లేఅవుట్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఈ ఏడాది జనవరి 11న ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా ఆమోదించిన ఈ లేఅవుట్‌కు ఏపీ రేరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ) రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు వివేక్ యాదవ్ చెప్పారు. లేఅవుట్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. లేఅవుట్ల పరిధిలో 60, 80 అడుగుల అనుసంధాన రహదార్లతో పాటు 40 అడుగులతో అంతర్గత సీసీ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. వీటితో పాటు ఫుట్‌పాత్, ఎస్టీపీ, వర్షపునీటి డ్రెయినేజి వ్యవస్థ, ఆహ్లాదాన్ని అందించేందుకు అందమైన ఉద్యానవనాలు, పచ్చదనం, వీధి దీపాలు ఇతర సౌకర్యాల కల్పనపై దృష్టి సారించామన్నారు. భవిష్యత్తులో సీఆర్‌డీఏ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో జగనన్న టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఇప్పటి వరకు ఆరు నియోజకవర్గాల పరిధిలో సంబంధిత జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలు పంపారని వాటిని రాష్ట్రస్థాయి కమిటీకి నివేదించామని కమిషనర్ వివరించారు.

Date: 06/07/2022, Edition: Andhra Pradesh , Page: 3
Source : https://epaper.prabhanews.com/

# సిఆర్‌డిఎ పరిధిలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు

## ● కమిషనరు వివేక్ యాదవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఆర్‌డిఎ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కమిషనరు వివేక్ యాదవ్ తెలిపారు. ఇప్పటి వరకూ 6 నియోజకవర్గాలకు ప్రతిపాదనలు వచ్చాయని, వాటిని ప్రభుత్వానికి పంపించామని పేర్కొన్నారు. నవులూరు టౌన్‌షిప్‌లో ప్లాట్లు తీసుకున్నవారిలో 17 మందికి ప్లాట్ల కేటాయింపులు మంగళవారం జరిపారు. జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌లో భాగంగా 267 ప్లాట్లలో త్వరలోనే దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు కమిషనరు పేర్కొన్నారు. ఎంఐజి లేఅవుట్ ద్వారా కొనుగోలుదార్లకు చక్కని భవిష్యత్ ఉంటుందని వివరించారు. ఈ ప్లాట్లలో 40 అడుగుల అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
Wed, 06 July 2022
epaper.prajasakti.com/c/69013498

# APCRDA allots 119 MIG layout plots

## CRDA will construct 60-80-feet connecting roads and 40-feet internal CC roads in layouts

**EXPRESS NEWS SERVICE**
@Vijayawada

THE Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) has so far allotted 119 plots to eligible beneficiaries in MIG layout at Navuluru village under Tadepalli-Mangalagiri Municipal Corporation Limits, said CRDA Commissioner Vivek Yadav.

In a press release issued here on Tuesday, Vivek Yadav said that 147 persons had applied for plots in MIG layout and 102 were selected in the first phase in an online random lottery draw held in the CRDA office on June 25 and the plot allotment certificates were handed over to the beneficiaries.

Another 17 persons were selected on Tuesday through an online random lottery at the CRDA office in Lenin Centre. The documents of the plots have been handed over to the beneficiaries.

Common people got 11 plots in the 240 yards category and six plots in the 200 yards category. So far 119 plots have been allotted in the MIG layout of 386 plots in Jagananna Smart Township.

The commissioner made it clear that preparations are being made to invite applications for 267 plots in Phase-2. Vivek Yadav said that candidates who got the verification documents through e-lottery should get the agreement within a month and 30 percent instalment should be paid within a month.

Another 30 per cent should be paid in cash within six months. While the remaining 30 percent instalment should be paid within a year and registration should be done.

A 5 per cent discount will be given to the candidates who paid the entire instalment within the first month and priority will be given in plot registration, he said, adding that those who bought plots in CRDA MIG layout will get good benefits in future.

It may be recalled here that MIG layout was inaugurated by the Chief Minister YS Jaganmohan Reddy in January.

The plots evoked a good response from the public. APRERA registration facility has been added to this layout approved by the State government. Steps have been taken to ensure that those who have purchased plots do not face any problems in the future. The CRDA has drafted a plan of action for the development of infrastructure in the layout by constructing 60 and 80-feet connecting roads and 40-feet internal CC roads, he said.

> **We are undertaking works to facilitate public life like footpaths, STPs, rain water drains, beautiful parks that provide pleasure. Smart townships will be developed in 26 constituencies of APCRDA**
>
> Vivek Yadav, CRDA Commissioner